## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



EL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 18 జూన్ 2025 పేజీలు : 5 వెల : 2.00


## ఇజ్రాయెల్‌పై దాడులను పెంచిన ఇరాన్




ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను ఇజ్రాయెల్ టార్గెట్‌గా చేసుకుంటోంది. "మీరంతా వీలైనంత త్వరగా టెహ్రాన్‌ను వదిలి వెళ్లండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి" అంటూ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) అధికారులు అరబిక్, పర్షియా భాషల్లో టెహ్రాన్ పౌరులకు సందేశాలు పంపుతున్నారు. దాంతో.. వేల మంది ఇరానీలు టెహ్రాన్ నగరాన్ని వీడుతున్నారు. సోమవారం ఉదయం నుంచే ఇరాన్‌లోని ఇతర ప్రావిన్సులతోపాటు.. పాకిస్థాన్, అజర్‌బైజాన్, తుర్కియే, తుర్కెమినిస్థాన్ దేశాలకు తరలివెళ్తున్నారు. దీంతో.. టెహ్రాన్ వీధులన్నీ కార్లతో నిండిపోయాయి. పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరానీలు గేట్లను తోసుకుంటూ లోనికి వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "టెహ్రాన్ పౌరులు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సందేశాలు పంపాం. మేము టార్గెట్‌గా చేసుకోబోతున్న ప్రాంతాల వివరాలను అందజేశాం" అని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి మేజర్ కమల్ పిన్హాసీ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ కూడా ఇవే హెచ్చరికలు చేశారు. దీంతో.. సోమవారం అర్ధరాత్రి నుంచి టెహ్రాన్‌పై భీకర దాడులు చేసేందుకు ఐడీఎఫ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.టెహ్రాన్ వాసులకు హెచ్చరికలు జారీ చేయడానికి ముందు కాట్జ్ ఓ ప్రకటన చేశారు. "ఇరాన్‌లోని మూడోవంతు గగనతల రక్షణ వ్యవస్థలను మేం నిర్వీర్యం చేశాం. ఇప్పుడు టెహ్రాన్‌తోపాటు.. కీలక ప్రాంతాల్లో గగనతలాన్ని మేం నియంత్రించగలం" అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని నిర్ధారించారు. దీన్ని బట్టి సోమవారం అర్ధరాత్రి దాటాక టెహ్రాన్‌పై భీకర వైమానిక దాడులు జరుగుతాయని తెలుస్తోంది. కడపటి వార్తలందేసరికి ఇరాన్ సెంట్రల్ కమాండ్‌లోని పలు లక్ష్యాలపై, ఇస్ఫహాన్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. టెహ్రాన్ వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో రెండు ఎఫ్-14 ఫైటర్ జెట్లు ధ్వంసమయ్యాయి. వీటితోపాటు. ఇరాన్ సైన్యం ప్రధాన కార్యాలయంపైనా క్షిపణి దాడులు జరిగాయి. క్షిపణి దాడుల కారణంగా ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ బ్రాడ్‌కాస్టింగ్(ఐఆర్ఐబీ) భవనం తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ భవనంలో ఇరాన్ అధికారిక వార్తాసంస్థలు ప్రెస్‌టీవీ, అల్-ఆలమ్, హిస్పాన్ టీవీ కొనసాగుతున్నాయి. మరో వార్తాసంస్థ 'సబ్రిన్ టీవీ' భవనంపైనా బాంబులు పడడంతో తీవ్రంగా దెబ్బతిన్నది. యాంకర్ లైవ్‌లో ఉండగానే క్షిపణి దాడి జరిగింది. ప్రేక్షకులు ఈ దృశాలను మీడియాలో చూశారు. ఈ రెండు ఘటనల్లో పలువురు మృతిచెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన నాలుగు రోజులుగా జరుగుతున్న యుద్ధంలో 400 మంది మరణించారని, వారిలో 197 మంది సాధారణ పౌరులని ఇరాన్‌లోని మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి.

## వేములవాడలో పోలీసుల బందోబస్తు మధ్య రోడ్డు విస్తరణ పనులు




వేములవాడలో రోడ్డు విస్తరణ పనులు పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.144 సెక్షన్ విధించి 10 మంది తహసీల్దార్లు 10 బృందాలుగా ఏర్పడి 12 జేసీబీలు, 15 ట్రాక్టర్లు, 150 మంది కా ర్మికుల సహాయంతో 150 దుకాణాలను కూల్చి వేశారు. మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం వరకు ఉన్న మెయిన్‌రోడ్డును రూ.47కోట్లతో 80 ఫీట్ల వరకు విస్తరించాలని సంకల్పించారు. ఇందుకు 750 మీటర్ల మేర స్థలం అవసరం ఏర్పడింది. 254 మంది లబ్ధిదారులు ఉండగా, ఇందులో 322 నిర్మాణాలు కూల్చివేయాల్సి ఉంది. కొంతమంది కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకోగా, మిగతా వారికి జిల్లా అధికారులు నోటీసులు అందజేశా రు. మొదటిదఫాగా 150 ఇళ్లను కూల్చాలని టార్గెట్ పెట్టుకోగా.. సోమవారం 90 పూర్తికాగా, 60 ఇళ్లను పాక్షికంగా కూల్చివేశారు. ఇప్పటికే 50 మందికిపైగా నష్టపరిహారం చెల్లించామని, స్టే ఉన్న వాటిపై వెకేట్ చేసేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని భూసేకరణ అధికారి, వేములవాడ ఆర్డీవో రాధాభాయి తెలిపారు. వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు. మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న గుడి వరకు మెయిన్‌రోడ్డును 80 ఫీట్లతో విస్తరించనున్నారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో ముందుకుసాగారు. వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు సోమవారం కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేశారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాభాయి చెక్కులను జారీ చేశారు. ఇప్పటి వరకు వంద మందికి చెక్కులు అందించినట్లు ఆర్డీవో రాధాభాయి వెల్లడించారు. వేములవాడలోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు ముందుకొస్తున్నట్లు తెలిపారు.రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పరిశీలించారు. సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోగస్ రేషన్ కార్డుదారులపై ప్రభుత్వం ఫోకస్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ రేషన్ కార్డుదారులపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ఇందులో ముఖ్యంగా విదేశాలకు వెళ్లిన విద్యార్థులు,మరణించిన వారి పేర్లు తొలగించకపోవడంతో ఇప్పటికీ రేషన్ పంపిణీ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకునేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధమైంది. సుమారు 2.20 లక్షల పేర్లతో ఒక జాబితాను ఉన్నతాధికారులు ఇప్పటికే జిల్లాలకు పంపించినట్లు తెలిసింది. వివరాలు సేకరించి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో కార్డుల్లో పేరు ఉండి అందుబాటులో లేని, మరణించిన వారి పేర్లను గుర్తించేందుకు సిబ్బంది పక్షం రోజులుగా ఇంటింటి పరిశీలన చేస్తున్నారు. ఇలాంటి వారి పేర్లను తొలగించిన తర్వాత.. ధనవంతుల కార్డులను కత్తిరించాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రారంభంలోనే అనర్హులను తొలగించాలని భావించింది. అయితే స్థానిక రాజకీయ నాయకుల అభ్యంతరాలతో ఆ ప్రక్రియను నిలిపివేసినట్లు తెలిసింది. ఈ నిర్ణయంతో స్థానిక ఎన్నికల్లో ఎఫెక్ట్ పడుతుందని, అప్పటివరకు వేచి చూడాలని కోరడంతో ఆ ప్రక్రియ వాయిదా పడింది. అయితే పంచాయతీ ఎన్నికల తరువాత అనర్హులకు రేషన్ కార్డులు తొలగించక తప్పదని పౌరసరఫరాల శాఖ అధికారులు సూచనప్రాయంగా చెబుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2లక్షల లోపు ఆదాయం ఉన్న వారికే రేషన్ కార్డులు అనే నిబంధనలు ఉన్నాయి. కానీ పట్టణ ప్రాంతాల్లో ధనవంతులు కూడ పెద్ద సంఖ్యలో రేషన్ కార్డులు పొందారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఆరోగ్య శ్రీవంటి ఉచిత వైద్య సేవలకు వాటిని వినియోగిస్తున్నారు. ప్రభుత్వం నెలవారీగా పంపిణీ చేసే బియ్యం తీసుకోవడం లేదు. దుకాణాల వద్ద క్యూలైన్లలో ఉండాల్సిన అవసరం తమకు లేదని, డీలర్లకే ఆ బియ్యాన్ని అప్పగిస్తూ కిలోకు రూ. 10 చొప్పున తీసుకుంటున్నారనే చర్చ జరుగుతున్నది. దీంతో పీడీఎస్ రైస్ బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నదనే విమర్శ ఉన్నది. ఇలాంటి వారి సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా 6.50 లక్షలు ఉండవచ్చని పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అనర్హుల జాబితా పరిశీలన సమయంలో ధనవంతుల కార్డులు కూడా తొలగిస్తారని ముందుగానే లీకులు ఇస్తున్నారు.

## అమర్నాథ్ యాత్ర పై జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం



అమర్నాథ్ యాత్ర పై జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జూలై 1 నుండి ఆగస్టు 10 వరకు అమర్నాథ్ యాత్రా మార్గాలను 'నో-ఫ్లై జోన్'గా ప్రకటించింది.ఈ నిర్ణయం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సలహా మేరకు తీసుకున్నట్లు స్థానిక ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో అమర్నాథ్ యాత్ర మార్గాల్లో డ్రోన్లు, యూఏవీలు, బెలూన్లు వంటి ఏవైనా వైమానిక పరికరాల వినియోగం నిషేధించబడింది. ఈ ఆంక్షలు పహల్గామ్, బాల్టాల్ మార్గాలకు వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. అయితే, వైద్య తరలింపు, విపత్తు నిర్వహణ, భద్రతా దళాల నిఘాకు సంబంధించిన సందర్భాల్లో ఈ ఆంక్షలు వర్తించవని, దీనికి సంబంధించిన వివరణాత్మక %యూ% ఎస్ ఓ పీ త్వరలో జారీ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మల్లాపూర్ థీమ్ పార్కులో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 17, మనవార్త.**

జిహెచ్ఎంసి పరిధిలోని మల్లాపూర్ డివిజన్ మల్లాపూర్ థీమ్ పార్కులో నూతన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ 10 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కుకి వచ్చే వారికి, ఉదయం వాకింగ్ కు వచ్చే వారికి ఈ ఓపెన్ జిమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డీఈ రూపా,ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానికులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, నెమలి రవి, కోతి యాదగిరి, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పద్మరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ రావు, బుసాని రఘు, చిన దుర్గయ్య, మెంద రఘు, రాపోలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజయ్య, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



**మల్యాల, జూన్ 17(మన వార్త ప్రతినిధి )**

మల్యాల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటుకాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్నపు వడ్లకు 500 బోనస్, పెట్టుబడి సాయం, రైతు భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కంచర్ల లక్ష్మణాచారి, నేరెళ్ల సతీష్ రెడ్డి , మల్లయ్య, దిండు ప్రవీణ్ , ఎండి ఇమామ్, మర్రి లక్ష్మణ్, కోరపు వెంకటేష్, కిషన్ రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం, గుర్రం వెంకన్న, చట్పల్లి నరేష్, బివి రమణ, బండి రవి, మహిపాల్ రావు, రామగిరి మురళి, శంషుద్దీన్, బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలి...



**బిఆర్ఎస్ పార్టీ మండల యువజన ప్రధాన కార్యదర్శి అత్తిల్లి నాగరాజు**

**చిన్న శంకరంపేట**

**జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని చిన్నశంకరంపేట బిఆర్ఎస్ పార్టీ మండల యువజన ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజ్ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయహస్తం మేనిఫెస్టో భోగస్ అని ప్రస్తుతం ఉన్న స్టూడెంట్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను మెట్రో డీలక్స్ పాసులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పెంచడం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని అన్నారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చదువుకునే విద్యార్థులకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అలాగే విద్యా భరోసా కార్డు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెంచిన బస్సు పాసుల రేట్లను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో బస్ డిపోల ఎదుట ధర్నాలు చేస్తామని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలియజేయడం జరిగింది

## గిరిజన బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం...




**విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**చిన్న శంకరంపేట జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేటమండల కేంద్రంలోని 4 హాస్టల్లో నాలుగు రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఏవైనా సమస్యలు ఉంటే మందులు ఇవ్వడం జరుగుతుందని మండల వైద్యాధికారి సాయి సింధు తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని బాలుర గిరిజన వసతి గృహంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసే విద్యార్థులకు డాక్టర్ హారిక సూపర్వైజర్ బుజ్జి లు వైద్య పరీక్షలు నిర్వహించారు, వసతి గృహంలోని వంటగదిని వారు పరిశీలించి పలు సూచనలు సలహాలు తెలియచేశారు, అనంతరం హాస్టల్ సిబ్బందికి రక్త నమూనాలు సేకరించారు, ఈ సందర్భంగా డాక్టర్ సాయి సింధు మాట్లాడుతూ మండల కేంద్రంలోని నాలుగు హాస్టల్లో నాలుగు రోజులపాటు వైద్య శిబిరం ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు, దోమలు కుట్టకుండా ఉండేందుకు దోమతెరలు వాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి సింధు, డాక్టర్ హారిక, సూపర్వైజర్ బుజ్జి, ఏఎన్ఎం నాగలక్ష్మి, హాస్టల్ వార్డెన్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి...



**చిన్న శంకరంపేట జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను ఆయన పరిశీలించారు. మండలంలోని సమస్యలపై స్థానిక ఎంపీడీవో దామోదర్ ని అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమాన్నీ పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి ఇండ్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. లబ్ధిదారులతో ఇల్లు నిర్మించేందుకు మార్కెట్ ఇప్పించాలని ఆయన సూచించారు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన అన్నారు. ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఏవైనా సమస్యలను తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీవో దామోదర్ కు పలు సూచనలు సలహాలు తెలియజేశారు,

## బీసీ టీచర్స్ అసోసియేషన్ ను బలోపేతం చేయాలి



**హనుమకొండ జూన్17(మనవార్త ప్రతినిధి):**కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ ను బలోపేతం చేయాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన మొదటి సమావేశంలో తీర్మానం చేశారు. గతంలో బీసీ టీచర్స్ అసోసియేషన్ కు బాధ్యులుగా వ్యవహరించిన ఆచార్య నరసింహ చారి ఆచార్య శాస్త్రి ఆచార్య సుంకరి జ్యోతి ఆచార్య స్వర్ణలతలు పాల్గొని మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ అసోసియేషన్ సమిష్టిగా పనిచేయాలని కోరారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో వెనుకబడిన వర్గాలకు జాతీయ విద్యా సంస్థలలో రాష్ట్ర విద్యా సంస్థలలో దక్కాల్సిన సహజ న్యాయమైన వాటా దక్కటం లేదని అభిప్రాయబడినారు. దేశంలో ఉన్న 45 సెంట్రల్ యూనివర్సిటీలలో ఓబీసీ ప్రొఫెసర్లు కేవలం నాలుగు శాతం మాత్రమే ఉన్నారంటే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకోవచ్చు అని అభిప్రాయపడినారు. ఈ అసోసియేషన్ రెగ్యులర్ కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులను కలుపుకొని అధ్యాపకుల ఉద్యోగుల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీసీ టీచర్ల తదుపరి కార్యక్రమాలను నిర్వహించడానికి డాక్టర్ నాగయ్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ రమేష్, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ కిరణ్ లు కన్వీనర్లు గా నియమించబడ్డారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. మరో మీటింగ్ లో పూర్తి కార్యవర్గ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుంటామని తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్,అధికారులు**

**హసన్ పర్తి జూన్17(మనవార్త ప్రతినిధి):**రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భారతి చట్టాన్ని అమలు చేస్తుందని, భూ సమస్యలున్నవారు భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రైతులు, స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి భూ సమస్య ఉందని, కాస్తులో ఉన్నారా, సాదాబైనామాకు దరఖాస్తు చేశారా, భూములు అమ్మిన వారికి పాసుబుక్కులు ఉన్నాయా లేదా, భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలతో క్రయవిక్రయాలు చేశారు, తదితర భూ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యను గురించి దరఖాస్తు చేసుకున్నట్లయితే, తహసీల్దార్ సంబంధిత సమస్యపై విచారణ సాగిస్తారని రైతులు, స్థానికులకు సూచించారు. రైతులు తమ భూ సమస్యను పేర్కొంటూ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా స్థానికులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ఇండ్ల కోసం దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఎండి. రహీం పాషా, ఆర్ఐ ఫాజిల్, గృహనిర్మాణ శాఖ అధికారులు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులు, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలి



**హనుమకొండ జూన్17(మనవార్త ప్రతినిధి):**హన్మకొండలో విచ్చలవిడిగా బ్రాంచి లు ఓపెన్ చేసుకొని విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేయాలని ఎన్జిఓస్ బ్రాంచ్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ముందు ఏభిఎస్ఎఫ్ ఎంఎస్ఎఫ్. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది అనంతరం ఏ భి ఎస్ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్ నాయకులు మంద నరేష్ బొచ్చు తిరుపతి మాట్లాడుతూ జిల్లాలో పరిమిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ బ్రాంచి లు ఓపెన్ చేసుకొని అడ్మిషన్స్ తీసుకుంటూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు స్కూల్లో పుస్తకాలు అమ్ముతున్నారని అయినా డి ఇ ఓ ఎందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసి వేసే వరకు పోరాటం చేస్తామని మంద నరేష్ బొచ్చు తిరుపతిలు అన్నారు ఈ కార్యక్రమంలో సాయి, శ్రీనాథ్, గణేష్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం కోసం ఖాళీ సంచులను క్యూలైన్ లో పెట్టి వేచి చూస్తున్న లబ్ధిదారులు



**రామాయంపేట**

**జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రేషన్ డీలర్ల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరు నిరుపేదలను ఇబ్బందుల పాలు చేస్తుంది. బియ్యం ఉన్నా పంపిణీ చేయకుండా పంతానికి పోతుండటంతో, మూడు నెలల బియ్యం కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్న పేదలు ఖాళీ సంచులతో దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. రేషన్ డీలర్ల మధ్య నెలకొన్న వివాదం నిరుపేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలనే ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో సరిపడా నిల్వలు లేకపోవడంతో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా నిలిచిపోయింది. దీంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బియ్యం కోసం ఖాళీ బస్తాలతో రోజూ రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ పరిస్థితికి తోడు, రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులోని ఒక రేషన్ దుకాణానికి బియ్యం సరఫరా అయినప్పటికీ, డీలర్ల మధ్య ఉన్న వివాదం కారణంగా పంపిణీ జరగడం లేదు. బియ్యం వచ్చాయని తెలుసుకున్న స్థానికులు మంగళవారం ఉదయం నుండి ఆ దుకాణం వద్ద క్యూ కట్టారు. ఎక్కువసేపు నిల్చోలేక, ఖాళీ సంచులను వరుసలో పెట్టారు. ఇతర రేషన్ దుకాణాల డీలర్లు మాత్రం, తమకు బియ్యం సరఫరా చేయకుండా, సిద్దిపేట రోడ్డులోని దుకాణానికి అధికంగా బియ్యం పంపిణీ చేశారని ఆరోపిస్తున్నారు. తమకు కూడా బియ్యం అందే వరకు పంపిణీని నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనితో, బియ్యం ఉన్నప్పటికీ నిరుపేదలకు అందకుండా పోయింది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, బియ్యం సరఫరాను వేగవంతం చేసి, నిరుపేదల కష్టాలను తీర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ, ఇప్పటి దాకా మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం



**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,**

**వేములవాడ , జూన్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్...

**చందుర్తి మండలం, జూన్ 17(మనవార్త**

వేములవాడ డిపో కి చెందిన (టీ ఎస్ 23టీ 0937) బస్సులో చందుర్తి మండలం రామారావు పల్లెకు చెందిన ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న ఫోన్ "ప్రైవేట్ డ్రైవర్ నరేష్" కండక్టర్ లక్ష్మణ్ తిరిగి అందించారు. చందుర్తి మండలం రామారావు పల్లె లో ప్రయాణికురాలు బస్సెక్కి వేములవాడ వెళ్ళింది. అయితే తన ఫోన్ ను బస్సులోనే పడిపోవడంతో ప్రయాణికురాలు వెంటనే అదే ఫోన్ కు కాల్ చేసింది. ఫోన్ మాట్లాడిన కండక్టర్ మీ ఫోన్ మా దగ్గరే ఉంది...మరో ట్రిప్ కి మీ ఊరికి వచ్చి మొబైల్ ఇస్తాం అని చెప్పి మొబైల్ అందించాడు. కండక్టర్, డ్రైవర్. ఖరీదైన మొబైల్ ను తిరిగి ప్రయాణికురాలికి ఇచ్చినందుకు కండక్టర్, డ్రైవర్ నిజాయతీని డిపో మేనేజర్ ప్రశంసించారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సులు



**-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్... రామాయంపేట జూన్ 17 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో స్థానిక తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ మెంచు నగేష్ సందర్శించారు. రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ అటవీ శాఖ సంబంధించిన భూములను త్వరలోనే పరిష్కరిస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను 45 రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొవాలని, భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి,ఆర్ ఐ మహమ్మద్ గౌస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**రామాయంపేట జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని రెండో వార్డు కోమటిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 10 మంది లబ్ధిదారులు ఎంపిక కావడంతో వారు ఇంటిని నిర్మించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో నేడు భూమి పూజ నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో ఎక్కడ కూడా పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల లోపే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, దీంతో పేదవారు ఎంతో సంతోషంగా ఇండ్లు నిర్మించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి నాయకులు దేవి యాదగిరి చిలుక గంగాధర్ అల్లాడి వెంకటేష్, చింతల స్వామి, హౌసింగ్ ఏఈ హరిత, రెండో వార్డు అధికారి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపల్లి, నెహ్రూ, సౌమ్య, రొయ్యల యాదగిరి, మున్సిపల్ వార్డు అధికారులు శరత్, వెంకటస్వామి, ఎల్లయ్య, శ్రీకాంత్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రారాజులుగా రైతు సోదరులు



**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నా యువజన కాంగ్రెస్ నాయకులు...**
**-యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్...**
**-నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్...**
**జమ్మికుంట, జూన్ 17(మనవార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుని రారాజుగా చూడాలనుకున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. వానాకాలం రైతు బరోసాని విడుదల చేసిందని అన్నారు. ఒక్కరోజులోనే 2349.83 కోట్ల రూపాయల రైతు బరోసా ఇచ్చి 41.25 లక్షలమంది రైతులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఎకరంలోపు రైతులకు రూ 812.6 కోట్లు విడుదల చేశారు.రెండు ఎకరాల వరకు రూ 1537.2 కోట్లు చెల్లింపు చేశారు.మొత్తంగ రెండు ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు రైతు బరోసా విడుదల చేయడంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లువిరిసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఎన్ ఎస్ యూ ఐ టౌన్ ప్రెసిడెంట్ బిసాడి వంశీ, యూత్ నాయకులు గోలి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



**జగిత్యాల జిల్లా: జూన్ 17: మన వార్త ప్రతినిధి (తౌవిటి వెంకటస్వామి)**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ, జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షనియమే కానీ ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల హాలో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చు బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఈ నెల 18న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు, బీసీ సంక్షేమ సంఘం నా యకులు, బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నను విజయవంతం చేయాలని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ సోసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**-ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ కు ప్రభుత్వ ప్రణాళిక...**
**వేములవాడ , జూన్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వస్త్ర పరిశ్రమ సోసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, చీరల ఉత్పత్తి ఆర్డర్ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ లతో కలిసి మ్యాక్స్ సంఘాల సభ్యులు, ఆసాములతో చీరలు ఉత్పత్తి పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్దేశిత గడువు లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్ ద్వారా వస్త్ర పరిశ్రమ కార్మికులకు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని, మిగిలిన 4 నెలలు కూడా ఉపాధి లభించే విధంగా ప్రభుత్వం తరపున ఇతర శాఖల నుంచి కూడా పెద్ద ఎత్తున ఆర్డర్లు నేత కార్మికులకు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ ,చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యులకు 2 చీరలు పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని అన్నారు.మొదటి చీర పంపిణీ చేసేందుకు సిరిసిల్లలోని 131 మ్యాక్స్ సొసైటీ పరిధిలోని 16 వేల 424 పవర్ లూమ్స్ కు 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ జనవరి , మార్చి నెలలో 2 దశలలో అందించిందని అన్నారు.మొదటి దశ 2 కోట్ల 12 లక్షల మీటర్ల చీరలు ఉత్పత్తి ఆర్డర్ కు ఇప్పటి వరకు సిరిసిల్ల చేనేత సొసైటీ నుంచి 50 లక్షల 55 వేల మీటర్ల ఉత్పత్తి పూర్తి చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.సోసైటీలు చీర ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో ఆర్డర్ పూర్తి చేయాలని అన్నారు.ప్రతి సోసైటి కు కేటాయించిన లక్ష్యంలో కనీసం 50 శాతం జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత సోసైటీ ఆర్డర్ రద్దు చేసి 50 శాతం పూర్తి చేసిన సోసైటీలకు ఆర్డర్ అందిస్తామని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు, వివిధ మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు యజమానులు ఆసాములు, టెక్స్టైల్స్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**-హనుమకొండ డిఎంహెచ్వో డా.అప్పయ్య..**
**హనుమకొండ జూన్ 17(మనవార్త ప్రతినిధి):హనుమకొండ జిల్లా**

పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిబ్బంది సీజనల్ వ్యాధుల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని, అలాగే స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా 15 రోజుల పాటు పిల్లలు అతిసార వ్యాధికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని ఓ ఆర్ ఎస్ మరియు జింక్ టాబ్లెట్లు అందుబాటులో ఉంచుకోవాలనిహనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. బుధవారం హనుమకొండ పట్టణ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలు,పీహెచ్సీ కడిపికొండ కు సంబంధించిన వైద్యాధికారులు సూపర్వైజర్లతో కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా కేసులు రాకుండా సంబంధిత విభాగాలతో సమన్వయంతో పని చేస్తూ,ప్రజల్లో అవగాహన కలిగిస్తూ పాజిటివ్ వచ్చిన ఏరియాలో తగిన చర్యలు తీసుకోవాలని,ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే పాటించాలని డ్రైడే ప్రాముఖ్యతని ప్రజలకు తెలియజేయాలని అలాగే గ్రామాల్లో మరియు పాఠశాలల్లో వైద్య శిబిరములు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యంగా చేతుల పరిశుభ్రత పై,పరిసరాల పరిశుభ్రత వంటి అంశములపై అవగాహన కలిగించాలన్నారు.టీవీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న క్యాంపులలో పరీక్షలు ఎక్కువగా నిర్వహించడంతోపాటు టీవీకి చికిత్స పొందుతున్న కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించాలని అలాగే వారికి పోషణకు సంబంధించిన అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్,అడిషనల్ డి ఎం హెచ్ ఓ మరియు ఇన్చార్జి మలేరియా అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు ఆరోగ్య కేంద్రాల వారీగా మెడికల్ క్యాంపులు,అలాగే పాజిటివ్ కేసులు తీసుకుంటున్న చర్యల గురించి సమీక్షించగా, జిల్లా ఎమినైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ స్టాప్ డయేరియా క్యాంపెయిన్,మరియు రోట వైరస్ వ్యాక్సిన్ ల గురించి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, టీబీ ముక్తాభియాన్ అలాగే ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తదార్ అహ్మద్ఎన్సిడి,మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల.తగిన సూచనలు చేయడం జరిగింది.

## రైతుల ఖాతాల్లో రూ. 43 కోట్ల రైతు భరోసా నిధులు జమ,76,974 మంది జిల్లా రైతులకు లబ్ధి, కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , జూన్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. మంగళవారం రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బిజెపి పార్టీనే తమ కుటుంబంగా భావిస్తూ ముందుకు సాగుతున్న పలువురు నాయకులు



**జమ్మికుంట, జూన్ 17(మనవార్త)**

జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు బిజెపి నాయకులు బచ్చు శివన్న, కొండ్ల నగేష్, గర్రెపల్లి నిరూపారాణి , యాంసాని సమ్మయ్య, మురికి మహేష్,మంచాల రాంబాబు ఇలాంటి పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీనే తమ కుటుంబంగా భావిస్తూ నర,నరాల బిజెపి భావాలను అనుసరిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీలో ముందుకు సాగుతున్నారు. స్థానికంగా ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన తమ బిజెపి జెండాను స్థానికంగా ఎగురవేయాలని ఆలోచనతో ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ అభివృద్దే ధ్యేయంగా వీరి ఆలోచనలను, పార్టీ నాయకులతో కలిసి వ్యక్తపరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఎక్కడ బిజెపి మీటింగ్ కాని, సమావేశాలు జరిగిన వయసుతో గాని ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న ఈ బీజేపీ నాయకులను చూసి స్థానిక ప్రజలు వీరి కార్య దీక్షను కొనియాడుతున్నారు. ఇలాంటి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో స్థానికంగా బిజెపి జెండా ఎగరవేయడం కాయమని దీనిలో ఎలాంటి సందేహం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు .

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్ , మండల పంచాయతీ అధికారులు , మిషన్ భగీరథ , రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు , పంచాయతీ సెక్రటరీలు అందు బాటులో ఉంటూ పిచ్చి మొక్కలను , వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ , ఎస్టీ , బి.సి మైనారిటీ , కె.జి.బి.వి హాస్టల్స్ లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు. ప్రతి శుక్రవారం రోజు ఫ్రై డే- డ్రై డే గా పాటించాలన్నారు. ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు.గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత , క్లోరినేషన్ , పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు , గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో , ప్రభుత్వ హాస్టల్స్ , ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్ , మిషన్ భగీరథ అధికారి కరుణాకర్ , జిల్లా వైద్య అధికారులు , మున్సిపల్ కమిషనర్లు , ఎం.పి.ఓ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**చేగుంట జూన్ 17 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నేడు శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్ శ్యాం కుమార్ తో పాటు 1%ర్% వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ విజయలక్ష్మి, 2%అ౦% వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ నరసింహరాజు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ శ్రీనివాసరెడ్డి, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ ప్రవీణ్ మంత్రి, ఇండక్షన్ ఆఫీసర్ రీజియన్ చైర్ పర్సన్ సంజయ్ గుప్తా, డైరెక్టర్ మరియు ప్రోగ్రాం చైర్మన్ మంచి కట్ల శ్రీనివాస్ తదితరులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు, ప్రమాణ స్వీకారం అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన సూచించారు, 2025 26 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అధ్యక్షులుగా లయన్ శంభుని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా లయన్ పుల్ల పోయిన నాగరాజు, కోశాధికారిగా లయన్ కోడూరు నాగేశ్వరరావు, తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను డిస్టిక్ గవర్నర్ లయన్ విజయలక్ష్మి ప్రమాణస్వీకారం చేయించినున్నట్లు వారు తెలిపారు.

## ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం




**కొడిమ్యాల:జూన్ 17 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

మండలంలోని పూడూరులో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుధారాణి గారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పిల్లలకు అక్షరాభ్యాసంతో చదువు నేర్చుకోవడం ఆరంభం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పిల్లలకు ఆంగ్ల విద్యను అందించడంలో అంగన్వాడి టీచర్లు సంసిద్ధతతో ఉన్నారని, అంగన్వాడి కేంద్రాలు ఆలనా - పాలన కేంద్రాలుగా పేరుగాంచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వసంత, పిల్లల తల్లులు ,ప్రీ ప్రైమరీ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు జమ



**-జిల్లాలో 61 వేల 666 మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలురైతు భరోసా నిధులు జమ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్...**

**ములుగు జూన్ 17 మనవార్త**

చిన్న,సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వంహౌరైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయంహౌఅందిస్తున్న దని ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో 86234 మంది రైతులకి గాను 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని,మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ సమస్యలు భూ భారతి చట్టంతో పరిష్కారం



**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం రోజు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో బాగంగా బీబీనగర్ మండలం గుర్రాలదండి , వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామాలలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హాజరై , రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ సదస్సులో హాజరై రైతులతో మాట్లాడి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. భూ సమస్య ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని , అట్టి దరఖాస్తులు నేరుగా మీ గ్రామాలలో మీ ఇంటి వద్దనే రెవెన్యూ అధికారులు దరఖాస్తులు పరిశీలించి , పరిష్కరిస్తారన్నారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్ట ప్రకారం రైతులకు మేలు చేయడం జరుగు తుందన్నారు. రైతులు పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు సూచించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో మీ గ్రామాల వద్దనే భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూ భారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసుపుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోని పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. ఈ సదస్సులో సంబంధిత అధికారులు , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మహిళలు



**-చిలకలూరిపేట పాస్టర్ షాలెం రాజు పై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు....**

**గజ్వేల్ జూన్ 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సంతోషి సేవా పరిషత్, హైందవ సోదరీమణుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా చిలకలూరిపేట చర్చ్ పాస్టర్ షాలెం రాజు మీద వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అనరాని మాటలు అనడం మాకు ఎంతో బాధగా అనిపించిందని, ఇలాంటి మాటలు మాట్లాడి మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం అభ్యంతరం వ్యక్తం చేశారు , మహిళలను కించపరుస్తూ, మహిళలు పాటించే ఆచార వ్యవహారాలపై అసభ్యకరంగా మాట్లాడిన పాస్టర్ షాలెం రాజు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కమిటీలు పూర్తి చేయండి



**ఎల్కతుర్తి జూన్ 17( మన వార్త ప్రతినిధి)**

**-మండల ఇన్చార్జి కో ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఈ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది...**

**-మండలంలో ఉన్న గ్రామ గ్రామాన కమిటీలు పూర్తి చేయండి...**

ఆదేశాలు జారీ చేశారుఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల ఎల్కతుర్తి మండల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి, కో ఇన్చార్జ్ అధ్యక్షతన మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కారక్రమానికి ముఖ్య అతిథిలుగా హన్మకొండ జిల్లా ఇంచార్జీ ఎంఎస్పి సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ కో ఇంచార్జి ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని పిలుపునిస్తూ ఈ నెల రోజుల పాటు ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణం పూర్తి చేయాలని మండలంలోని ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ...ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ , మరియు తదితరులు పాల్గొన్నారు. అంబాల రవి మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు మండల ఇన్చార్జి. అడ్డూరి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,మండల కో -ఇన్చార్జ్, ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, అడ్డూరు నవీన్ మాదిగ, అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, రాజు మాదిగ, పవన్ మాదిగ ఆనంద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



**-భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు...**

**వాజేడు జూన్ 17 మనవార్త**

పారదర్శకంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు రైతు వైదిక లో,వెంకటాపురం మార్కెట్ యార్డులో వేరు వేరు గా వాజేడు,వెంకటాపురం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు,వెంకటాపురం మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామం లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని,రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ,మండల ప్రత్యేక అధికారులు,ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓలు ఎంపిఓలకి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం....



**-జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలి...**

**-ఈ శిక్షణలో తొమ్మిది ప్రధాన అంశాలపై అవగాహన...**

**-జిల్లా పరిషత్ అధికారులకు సూచించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పంచాయతీ రాజ్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సూచిక (పిఏఐ2.0) లో పేర్కొన్న అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఎంపిడిఓలు , మండల పంచాయతీ అధికారులు ఎంపిఓలకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించబడింది: 1. పేదరికరహిత జీవనోపాధి కలిగిన పంచాయతీ , 2. ఆరోగ్యకర పంచాయతీ , 3. టీబీ ముక్త గ్రామ పంచాయతీ , 4. త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధిగల పంచాయతీ , 5. శుభ్రమైన , హరిత పంచాయతీ , 6. స్వయం సమృద్ధిగల మౌలిక సదుపాయాల పంచాయతీ , 7. సామాజికంగా న్యాయంగా రక్షణ పొందిన పంచాయతీ , 8. మంచి పాలన కలిగిన పంచాయతీ , 9. మహిళలకు అనుకూలమైన పంచాయతీలు. గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బినరి%-% 65 , న్యూమరిక్%-% 82)పై శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించడం జరిగింది. జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు , ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , మిషన్ భగీరథ ఈఈ పి. కరుణాకర్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు , జిల్లా సివిల్ సప్లై అధికారి డి. హరికృష్ణ , డిఎల్పిఓ బి. శ్రీకాంత్ రెడ్డి మరియు అన్ని మండలాల ఎంపిడిఓలు ఎంపిఓలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం అయిపోయింది




**-అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు ఏవి...**

**-ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కేం నాగరాజు...**

**ఇల్లంతకుంట జూన్ 17 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు సరైన పత్రాలు లేకున్నా అనుమతులు లేకున్నా వారి ప్రైవేటు పాఠశాలలు పెట్టుకుని ఇష్టారాజ్యం నడిపిస్తున్నారని సోమవారం రోజున ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు ఆక్కేం నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్బంగా అక్కేం నాగరాజు మాట్లాడుతూ మండలం లోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన పత్రాలు లేకున్నా అనుమతి లేకున్నా అడ్మిషన్స్ చేసుకొని అలాగే బస్సులు లకు ఫిట్నెస్ లేకున్నా సరైన పత్రాలు లేకున్నా కూడా నడుపుతూ మండల ప్రజలను మోసం చేస్తున్నప్పటికి (మండల,జిల్లా విద్యాధికారులు మాత్రం నిమ్మకు నిరీక్కినట్టు వ్యవహారిస్తున్నారు)అని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టం రాజ్యాంగ విద్యార్థుల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఫీజలు వసూలు చేస్తున్న అలాగే నిబంధనలకు విరుద్దంగా స్కూల్ యూనిఫామ్,బుక్స్ ఇతర సామాగ్రి అధిక రేటుకు అమ్ముతున్న కూడా వాటి పై చర్యలు తీసుకోవాలి అని హెచ్చరించారు.లేని పక్షం లో రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలు చేస్తాం అని అన్నారు.

## యూత్ మండల అధ్యక్షుడు కి మాతృవియోగం..



**-పరమార్శించిన చొప్పదండి మాజీ సుంకే రవిశంకర్...**

**కొడిమ్యాల:జూన్ 17 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి తల్లి గడ్డం భాగ్యమ్మ (60)అనారోగ్యంతో మంగళవారం రోజున మృతిచెందగా విషయం తెలవగానే చొప్పదండి తాజా మాజీ%వీశ్రీూ% సుంకే రవిశంకర్ కొడిమ్యాలకు వచ్చి లక్ష్మారెడ్డిని ఓదార్చి, మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, సింగిల్ వినోద్ డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు కాగిత రాజు తీకొండ చంద్రశేఖర్, బైరి వెంకటి,, పర్లపెల్లి ప్రభుదాస్, కిరణ్, దుబ్బాక వరుణ్, హరేందర్, రమేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు ను పరిశీలించిన జడ్పీ సీఈఓ ఎల్లయ్య



**చేగుంట జూన్ 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జెడ్పి సీఈవో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్డును ఎల్లయ్య పరిశీలించారు, మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఆయన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, ఎంపీడీవో చిన్నారెడ్డి, రావుల వెంకటేష్, సురేందర్, సుధాకర్ రెడ్డి, సరస్వతి, శ్రీవాణి, భవాని, ఉమాదేవి, రమ, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా శాఖ కార్యవర్గం ఏర్పాటు



**ఇల్లంతకుంట జూన్ 17 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో సోమవారం రోజున మహిళ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి తెలిపారు.మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి ఆదేశాల మేరకు మహిళ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని,మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీతా రావు అదేవిధంగా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గజ్జల కరుణ,కార్యదర్శులుగా తడకపెల్లి జ్యోతి,బోయిని పద్మ నియమించడం జరిగిందని,వీరితో పాటుగా ఉపాధ్యక్షులుగా కీసరి సుజాత నియమించడం జరిగిందన్నారు.గ్రామ కమిటీలలో శ్యామల మంజుల,జేరిపొత్తుల కళ్యాణి ల్,కోడిశెల పద్మ,జంగిటి మమత,గజ్జల సీత,తడకపెల్లి అనూష గారిని,నియమించడం జరిగిందన్నారు.ఈ నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ ముందు గ్రామస్తులు నిరసన




**జమ్మికుంట, జూన్ 17( మన వార్త ప్రతినిధి ):** కబ్జాకు గురైన భూమిని కాపాడాలని గ్రామస్తులు కొరపల్లి గ్రామపంచాయితీ ముందు నిరసన తెలిపి భూ భారతి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ కు దరఖాస్తు అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ కోరపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమ భూ కబ్జాల విషయంపై బోయిని సమ్మయ్య అనే వ్యక్తి ఒక గుంట కూడా మోకపై లేకున్నా సుమారు 20 నుండి 30 ఎకరాల భూమిని తన పేరు, తన కుటుంబ సభ్యుల పేర్ల మీద తన అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చెప్పించుకున్నాడని తెలిపారు.గతంలో వచ్చిన సాదా బైనమా ఆర్ ఓ ఆర్ చట్టం కింద ఏదైతే పట్టాలు చేశారో అదే క్రమంలో అప్పుడున్న అధికారులతో కుమ్మక్కై కేవలం 13బి తయారుచేసుకొని సుమారు 20 ఎకరాలకు పైగా భూమిని చాలా విలువైన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆక్రమణకు గురైన అంబేద్కర్ ఆట స్థలం ఒక ఎకరం, చర్చి ప్రార్ధన మందిరం మరియు ఇతర విలువైన భూములు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లపై భూబాధితులు పోరాడి అలిసిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆక్రమణకు గురైన విలువైన భూమిని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు సంపత్, ఈశ్వర్, పుల్లూరు పోచయ్య, ఐలయ్య , అనిల్ , ప్రభాకర్, భాస్కర్ ,గిరవెన శ్రీనివాస్, కొమురయ్య తిరుపతమ్మ ,కవిత ,లక్ష్మి పూలమ్మ , సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మవద్దు



**-కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, జూన్ 17( మన వార్త ప్రతినిధి):** దళిత బంధు రెండో విడత యూనిట్ కి సంబంధించిన దరఖాస్తులు వారంలోపు మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ సూచించారు. దళిత బంధు పాస్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, మొదటి యూనిట్ రసీదులు, రెండో విడత కొటేషన్, ఫార్మ్ నోటరీ, ట్రేడ్ లైసెన్స్ దరఖాస్తు కు జతపరిచి మున్సిపల్ కార్యాలయంలో అందించాలని కోరారు.కార్యాలయ సిబ్బంది కాని,కార్యాలయ సిబ్బంది పేర్లు చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే ఆధారాలతో ఏ సీ బీ గాని కమిషనర్ కు గాని నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు.మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.

## వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తాలో



**-వికసిత్ భారత్ సంకల్ప సభ....**

**వేములవాడ జూన్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ప్రధాన మంత్రిగా 11 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి పనుల గురించి కరపత్రాలు పంపిణీ చేస్తూ బిజెపి నాయకులు ప్రజలకు అవగాహన కలిపించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ 81 కోట్ల మందికి గరీబ్ కళ్యణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ బియ్యం,ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం,15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హార్ గర్ జల్ యోజన ద్వారా నల్లా కానెక్షన్లు,ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు భీమా,ప్రధానమంత్రి స్వనిధి యోజన ద్వారా 68లక్షలకు పైగా వ్యాపారులకు పూచీకత్తు లేని రుణాలు,కిసాన్ సమ్మన్ నిధి ద్వారా రైతులకు 6000ల చొప్పున 3.7 లక్షల కోట్లు పంపిణీ,ఫసల్ భీమా యోజన ద్వారా 1.75లక్షల కోట్లకు పైగా భీమా క్లయిమ్,ఇలా చెప్పుకుంటూ పోతే ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.సిసి రోడ్ల నిర్మణం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తామే కట్టిస్తున్నటు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని గుర్తించి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగోజు శంకర్, గుండెకర్ల లక్ష్మణ్,గౌనె భాస్కర్, రేగుల పర్శరం, ఎరుగోక్కుల రమేష్ ,రెడ్డవేణి శ్రీనివాస్, కొలనూరి సంజీవరెడ్డి, పోచంపల్లి భాను, ముదంశ్రీనివాస్, కంసాని రాము, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు కి స్వాగతం పలికి శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేసిన తోట లహరి



**వేములవాడ జూన్ 17 ( మన వార్త ప్రతినిధి ప్రవీణ్ )** తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ కమిటీని బలోపేతం చేసి మహిళలను చైతన్యవంతులను చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు వివిధ కార్యక్రమాలకు గాను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కండువాతో సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేసిన వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి.

## నరేంద్ర మోడీ పాలన దేశానికి శ్రీరామరక్ష



**జమ్మికుంట, జూన్ 17( మన వార్త ప్రతినిధి):** ప్రధాని మోడీ 11 ఏళ్ళపాలన పూర్తయిన సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అధ్యక్షతన మంగళవారం పట్టణంలోని 23వ వార్డు మురళి టాకీస్ సమీపంలో సంకల్ప సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనా కాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని, దేశంలో పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, మన తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు, రైతులకు ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు, దేశం, దేశ భద్రతకు తోలి ప్రాధాన్యత ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేయడం కేవలం మోడీ సాధ్యామని అన్నారు.ఆర్టికల్ 370 మరియు 35ఎ రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్మూ కాశ్మీర్,ట్రిపుల్ తలాక్ రద్దు, పెద్ద నోట్ల రద్దు, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ద్వారా దేశంలో సరికొత్త ఇండస్ట్రీ పాలసీ తీసుకువచ్చి స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ విమానాలు, అణు ఉత్పత్తి, ఆయుధాల తయారీ తో దేశానికి శ్రీరామరక్ష గా పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు.కరోనా వాక్సిన్, అయోధ్య రామ మందిరం, బులెట్ ట్రైన్, వందే భారత్ రైల్లు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకం అందిస్తుంది, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పాహల్గామ్ లో భారతీయ హిందువులను మతం అడిగి మరీ చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని, కేవలం ఒక ఆపరేషన్ సింధూర్ కే భయపడి పాకిస్థాన్ మన దేశ సైనికులతో కాల్పులు విరమణకు సహకరించాలని ప్రాధేయపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీను, జీడి మల్లేష్, బచ్చు శివన్న, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, మోడం రాజు, మోతె స్వామి, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, యాంసాని సమ్మయ్య, నిరుపరాణి, కేస స్వరూప స్వరూప, కొండ్ర సులోచన, కనుమల్ల లక్ష్మి, రాంపెల్లి రజిత, తిరుమల, శోభ, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, కొండాపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ముకుందా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ కి పట్టుబడిన చర్లపల్లి ఏఈ స్వరూప



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 17 మనవార్త.** కాప్రా సర్కిల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించి ఓ అసిస్టెంట్ ఇంజనీర్ ను లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్నారు. చర్లపల్లి ఏఈ స్వరూప ఓ కాంట్రాక్టర్ నుంచి రూ1.20 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ తన బిల్లులు చెల్లించడానికి ఏఈ స్వరూప రూ1.20 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్వరూప లంచం కోసం ఒత్తిడి చేయడంతో కాంట్రాక్టర్ రామ్ రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, కాప్రా మున్సిపల్ కార్యాలయం గేటు దాటేలోపే ఏఈ స్వరూపను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి రూ. 1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా ఏఈ స్వరూప పై కాంట్రాక్టర్లను లంచాల కోసం వేధింపులకు గురి చేసిందనే ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో జీహెచ్ఎంసీ కార్యాలయంలో అవినీతి మరోసారి బట్టబయలైంది. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.